నారద వర్తమాన సమాచారం

మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న కోటప్పకొండ

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు దేవదాయశాఖ సుందరీకరణ , వసతుల కల్పనకు చర్యలు చేపట్టింది . భక్తులకు వసతులు కల్పించేందుకు రూ .కోటి నిధులు వ్యయం చేస్తున్నారు .

శివ కుటుంబం విగ్రహానికి వేసిన రంగులు

మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు దేవదాయశాఖ సుందరీకరణ , వసతుల కల్పనకు చర్యలు చేపట్టింది . భక్తులకు వసతులు కల్పించేందుకు రూ . కోటి నిధులు వ్యయం చేస్తున్నారు . వీటిలో భక్తులకు మరుగుదొడ్లు , తాగునీరు అవసరాలు తీర్చేందుకు పనులు చేస్తున్నారు . కోటప్పకొండ స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన శివ కుటుంబం విగ్రహానికి రంగులద్దే పనులు కొనసాగుతున్నాయి . రూ.40లక్షలతో మహిళలు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు శాశ్వత ప్రాతిపదికన చేస్తున్న నిర్మాణాలు పూర్తి చేశారు . దివీస్ ల్యాబ్స్ అందజేసిన వాటర్ప్లాంట్లను భక్తులకు అందుబాటులోకి తెచ్చారు . గంటకు వెయ్యి లీటర్ల నీటిని శుద్ధి చేసే పరికరాలు ఇందులో ఉన్నాయి .

ప్రశాంత దర్శనానికి ఏర్పాట్లు

త్రికోటేశ్వర స్వామి దేవస్థానం , సహాయ కమిషనర్ దాసరి చంద్రశేఖర రావు మాట్లాడుతూ తిరునాళ్లకు 20లక్షల మంది భక్తులు వస్తారన్న అంచనాలతో వసతులు కల్పిస్తున్నామని . దేవాలయ నిధుల నుంచి రూ.కోటి వ్యయం చేస్తు ఉచిత , శీఘ్రదర్శనం , ప్రత్యేక దర్శనాలకు వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని . వికలాంగులు , వయోవృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం అందుబాటులో ఉందని . భక్తులకు తాగునీరు , ప్రసాదాల పంపిణీ స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో చేయనున్నామని . అంతే కాకుండా శానిటేషన్ పై ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతున్నామని . భక్తులకు విక్రయించేందుకు 2లక్షల లడ్డులు , లక్ష అరిసెలు తయారు చేయిస్తున్నామని . తిరునాళ్ల రోజున అభిషేకాలు చేయించుకునేందుకు మండపంలో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు .

ఆయనతోపాటు ఆలయ సూపర్డెంట్ చల్లా శ్రీనివాసరావు ఉన్నారు .

మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న కోటప్పకొండ | 1